## టోక్యోలోని క్రంచీరోల్ యానిమే అవార్డు వేడుకలో ప్రెజెంటర్‌గా రష్మిక మందన్న

4

# Neti Velugu
# నేటి వెలుగు

నేటి సమాజం... నేటి వెలుగు...

తెలుగు దినపత్రిక

RNI NO. TELTEL/2023/88559

www.epaper.netivelugu.com

netivelugu63@gmail.com



## రిపోర్టర్లు కావలెను

నేటి వెలుగు తెలుగు దినపత్రిక లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మరియు మండల హెడ్ క్వార్టర్స్ లో రిపోర్టర్లు కావాలి

ఆసక్తి గలవారు ఈ నెంబర్కు సంప్రదించండి:-

సంపాదకులు పామనగుండ్ల నవీన్ కుమార్ గౌడ్

9553276552.



నల్గొండ | సంపుటి : 3 | సంచిక : 4 | ఏప్రిల్ 5 ఆదివారం 2026 | పేజీలు : 4 | వెల రూ. 1.00/-

NALGONDA | VOL:3 | ISSUE: 3 | PAGES:4 | SUNDAY APRIL 5 2026 | Rs. 1:00


## బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలి: రేవంత్ రెడ్డి



బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలన్న ముఖ్యమంత్రి

భవిష్యత్తు అవసరాలు, రద్దీ దృష్ట్యా విశాలమైన రోడ్లు ఉండాలన్న సీఎం

ఆలయ పరిసరాల్లో విద్యుత్ వాహనాలు ఉపయోగించాలని సూచన

బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ నెల 6వ తేదీన రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో, ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. అధికారులకు ఆయన

## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది: ప్రధాని మోదీ

కేరళలో ఎన్నికల ప్రచారం

ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ప్రధాని మోదీ

సినిమాలపై కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపణ

'ది కేరళ స్టోరీ', 'కశ్మీర్ ఫైల్స్', 'ధురంధర్' చిత్రాల ప్రస్తావన


సీఏఏ, యూసీసీలపై కూడా అబద్ధాలు వ్యాప్తి చేశారని విమర్శ



ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్ష పార్టీలు 'ధురంధర్', 'ది కేరళ స్టోరీ', 'ది కశ్మీర్ ఫైల్స్' వంటి సినిమాలతో

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది: ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం

షార్ట్స్‌లో చూడండిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని మూసివేసే ప్రయత్నం చేస్తే కేవలం 48 గంటల్లో ప్రళయం తప్పదని, నరకం చూపిస్తామని అల్టిమేటం ఇచ్చారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు.ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి ద్వారా సరఫరాను అడ్డుకుంటే,





## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం... బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం, ఘర్షణ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. రెండు రోజుల క్రితం అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లోని



## మాచర్ల ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్... నిందితుడిపై కఠిన చర్యలకు ఆదేశం

మాచర్ల పట్టణంలో ఓ ప్రభుత్వ మహిళా ఉద్యోగినిపై జరిగిన అత్యాచార యత్నం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.పల్నాడు జిల్లా మాచర్లలోని పంచాయతీరాజ్ శాఖలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న మహిళ ఇంట్లోకి ఓ ఆగంతకుడు చొరబడి అత్యాచారానికి యత్నించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు



## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి.. సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్



మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు చెందిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని, ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆయన ఆరోపించారు.హరీశ్ రావు మాట్లాడుతూ.. "పట్టపగలే అధికార

## ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్



కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామికి మనమందరం అండగా నిలవాలని ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కుమారస్వామి కాపాడారని,

## ఆ రెండు కూటములు మోసపూరితమైనవి: ప్రత్యర్థి పార్టీలపై నిప్పులు చెరిగిన విజయ్

నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ పుదుచ్చేరి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రజలతో మమేకమై, వారిలో ఒకరిగా నిలబడే అభ్యర్థులనే తమ పార్టీ బరిలోకి దించిందని ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్ 9న 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ప్రచారానికి కేవలం నాలుగు రోజులే మిగిలి ఉండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది.శనివారం తట్టన్‌చావడి



## క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం.. స్పందించిన కేటీఆర్

క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాలు బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ప్రజాస్వామ్య జయకేతనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందని అన్నారు. ఇది హర్షణీయమని పేర్కొన్నారు. అణిచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో చోటులేదని ఈ తీర్పు స్పష్టం చేసిందని తెలిపారు.విజయం సాధించిన ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ గెలుపు కోసం కృషి చేసిన బాల్క సుమన్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి తదితరులకు ఆయన అభినందనలు తెలియజేశారు."అడ్డదారుల్లో ఈ స్థానాలను కైవసం



నేటి వెలుగు
నేటి సమాజం... నేటి వెలుగు...
తెలుగు దినపత్రిక
పి. నవీన్ కుమార్ గౌడ్
ఎడిటర్ & పబ్లిషర్

## బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలి: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలని సూచించారు.భవిష్యత్తు అవసరాలు, రద్దీ దృష్ట్యా విశాలమైన రోడ్లు ఉండేలా చూడాలని అన్నారు. ఆలయ పరిసరాల్లో విద్యుత్ వాహనాలు ఉపయోగించేలా చూడాలని పేర్కొన్నారు. ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు.

## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పాటు పలు అంశాలపై ఉద్దేశపూర్వకంగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని ఆయన బహిరంగంగా ఆరోపించారు.కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఒక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. “కాంగ్రెస్, యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ పార్టీలు ప్రతి విషయంలోనూ అబద్ధాలు చెబుతాయి. అది వారి నైజంగా మారింది. దేశాన్ని తప్పుదోవ పట్టించడమే వారి స్వభావం“ అని అన్నారు. సినిమాల విషయంలోనూ ప్రతిపక్షాలు ఇదే తీరును ప్రదర్శిస్తున్నాయని ఆయన విమర్శించారు. “అబద్ధాలు చెప్పడంలో వారు నిపుణులు. ‘ది కేరళ స్టోరీ‘ వచ్చినప్పుడు అదంతా అబద్ధం అన్నారు. ‘ది కశ్మీర్ ఫైల్స్‘ వచ్చినప్పుడు కూడా అదే మాట అన్నారు. ఇప్పుడు ‘ధురంధర్‘ సినిమా విషయంలోనూ అబద్ధమని ప్రచారం చేస్తున్నారు“ అని ప్రధాని పేర్కొన్నారు. గతంలో సీఏఏ చట్టం తెచ్చినప్పుడు కూడా దేశవ్యాప్తంగా ఎన్నో అబద్ధాలు ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు ఆ చట్టం అమల్లోకి వచ్చినా దేశానికి ఎలాంటి నష్టం జరగలేదని మోదీ గుర్తుచేశారు. “యూసీసీ, ఎఫ్‌సీఆర్ఏ వంటి అంశాల్లోనూ వారు అవే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. గోవాలో దశాబ్దాలుగా యూసీసీ అమల్లో ఉంది. అబద్ధాలు వ్యాప్తి చేయడమే వారి వ్యాపారం“ అని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ‘ధురంధర్‘, వివేక్ అగ్నిహోత్రి రూపొందించిన ‘ది కశ్మీర్ ఫైల్స్‘, సుదీప్తో సేన్ డైరెక్ట్ చేసిన ‘ది కేరళ స్టోరీ‘ చిత్రాలు వాటి కథావస్తువుల కారణంగా రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, కశ్మీరీ పండిట్ల వలస, కేరళ యువతుల ఉగ్రవాద రిక్రూట్‌మెంట్ వంటి అంశాలపై ఈ సినిమాలు తెరకెక్కాయి.

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది: ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా 20 రెట్లు ఎక్కువ బలంతో ప్రతిదాడి చేస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇప్పటికే ఇరాన్ చర్యల వల్ల హర్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరిగాయి.“ఇక ఆలస్యం కాకముందే ఓ ఒప్పందానికి రండి“ అంటూ ట్రంప్ ఇరాన్‌కు సూచించారు. యుద్ధం నాలుగో వారానికి చేరిన నేపథ్యంలో, అవసరమైతే ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లపై కూడా దాడి చేస్తామని ట్రంప్ గతంలో బెదిరించారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికా తీసుకోదని, చమురు అవసరమైన దేశాలు తమ నౌకలను తామే రక్షించుకోవాలని లేదా అమెరికా నుంచి చమురు కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ట్రంప్ హెచ్చరికలతో అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. యుద్ధం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న ఇరాన్ చమురు ఎగుమతులపై ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన కేంద్ర మంత్రిగా ఉండటం మన అదృష్టమని లోకేశ్ అన్నారు. కుమారస్వామికి ఎప్పుడూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.కర్ణాటకలోని సింధనూరు హోసల్లీ క్యాంపులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను శనివారం లోకేశ్ ప్రారంభించారు. కేంద్ర మంత్రి కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు.కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఆయన కొనియాడారు. దేశం కోసం సైనికులు చేస్తున్న ప్రాణత్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

## మాచర్ల ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్... నిందితుడిపై కఠిన చర్యలకు ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

చేశామని, బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.నిందితుడిని పట్టుకోవడం కోసం అదనపు ఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, ఇప్పటికే కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా సమాజానికి బలమైన సందేశం పంపాలని సీఎం పోలీసులకు సూచించారు.

## క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం.. స్పందించిన కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టినా, రకరకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా వేటికి లొంగకుండా మొక్కవోని దీక్షతో ఒక్క తాటిపై నిలిచిన కౌన్సిలర్లకు ప్రత్యేకంగా సెల్యూట్ చేస్తున్నా. క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు మిత్రపక్షమైన సీపీఐ కామ్రేడ్లు అడుగడుగునా కనబరిచిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకం“ అన్నారు.అణచివేతకు, బెదిరింపులకు, అవినీతి అక్రమాలకు, అప్రజాస్వామిక చర్యలకు తెలంగాణలో తావులేదని ఈ తీర్పు తేల్చి చెప్పిందని పేర్కొన్నారు. రెండున్నరేళ్లలోనే పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్ డౌన్ మొదలైందని ఈ ఫలితాలు నలుదిశలా చాటి చెప్పాయని అన్నారు.అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టించిన గులాబీ జెండా సైనికులను పార్టీ ఎప్పటికీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ విజయాలు అందించిన స్ఫూర్తిని కొనసాగిద్దామని, కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అడుగడుగున ధ్వంసం చేస్తున్న రేవంత్ సర్కారుకు బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు.

## ఆ రెండు కూటములు మోసపూరితమైనవి: ప్రత్యర్థి పార్టీలపై నిప్పులు చెరిగిన విజయ్


(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్ ప్రాంతంలో జరిగిన బహిరంగ సభలో విజయ్ ప్రసంగించారు. ఈ సభకు భారీ సంఖ్యలో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. అంతకుముందు ఆయన నిర్వహించిన రోడ్‌షోకు పోలీసులు నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సేపు కొనసాగినట్లు సమాచారం. తన పార్టీ పుదుచ్చేరిలో పోటీ చేయడం ఇదే మొదటిసారని గుర్తుచేసిన విజయ్, రాజకీయ నేపథ్యం చూసి కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలతో సంబంధాలున్న వారికే టికెట్లు కేటాయించామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యర్థి కూటములపై విజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎంకే-కాంగ్రెస్ కూటమిని ఉద్దేశిస్తూ, కాంగ్రెస్ అనేకసార్లు, డీఎంకే మూడుసార్లు పుదుచ్చేరిని పాలించినప్పటికీ, ప్రస్తుత వారి కూటమి కేవలం పేరుకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఆ కూటమిలోని నేతలు ప్రజలనే కాకుండా సొంత నాయకత్వాన్నే మోసం చేశారని, ఇది హాస్యాస్పదంగా మారిందని ఆరోపించారు.అదే సమయంలో ఎన్ఆర్ కాంగ్రెస్-బీజేపీ కూటమిపైనా ఆయన విమర్శలు చేశారు. దీనిని బలహీనమైన, అవకాశవాద కూటమిగా అభివర్ణించారు. రాజకీయ ప్రయోజనాల కోసం వారు తన పార్టీ పేరును వాడుకుంటున్నారని ఆరోపణలు చేశారు. కేంద్రంలో వేర్వేరు సమయాల్లో అధికారంలో ఉన్నప్పటికీ, పుదుచ్చేరికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పించడంలో కాంగ్రెస్, బీజేపీ ఎందుకు విఫలమయ్యాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే, పుదుచ్చేరికి రాష్ట్ర హోదా సాధించడానికి 100 శాతం కృషి చేస్తామని ఆయన బలంగా హామీ ఇచ్చారు.తమ ప్రభుత్వం ఏర్పడితే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని, ప్రభుత్వంలోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని విజయ్ వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికలు “మోసపూరిత కూటములకు“, “ప్రజా ఆధారిత పాలనకు“ మధ్య జరుగుతున్న పోరాటమని అభివర్ణించారు. ఈ రెండు ప్రధాన కూటములను తిరస్కరించి, తమ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. “పుదుచ్చేరికి సుపరిపాలన అవసరం. మాకు అవకాశం ఇవ్వండి, మీకు అండగా నిలుస్తాం“ అని విజయ్ పిలుపునిచ్చారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి.. సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు బీహార్ గ్యాంగ్‌లను తలపిస్తోంది. ప్రజాప్రతినిధుల కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్టా, లేనట్టా?“ అని ప్రశ్నించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిందా? అని నిలదీశారు.“ఒకవైపు ‘హేట్ స్పీచ్ బిల్’ పేరుతో ప్రతిపక్షాల నోరు నొక్కుతూ, మరోవైపు తమ గూండాలతో దాడులు చేయించడమేనా ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం పేరుతో గూండా రాజ్యాన్ని అమలు చేస్తారా?“ అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటూ, ఇక్కడి పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా అనే అనుమానం కలుగుతోందని అన్నారు.కాంగ్రెస్ అణచివేతలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. క్యాంపు కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆగకపోతే ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.



## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం... బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్

భవానీపూర్‌లో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.దీనితో బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని కోరింది. ఆయన నివేదిక సమర్పించడంతో దాని ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యులను చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకున్నది. అధికారులు శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమయ్యారని పేర్కొంది.కాగా, భవానీపూర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. ఆమెపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సువేందు అధికారి బరిలోకి దిగారు. దీనితో ఈ నియోజకవర్గం కీలకంగా మారింది. ఇక్కడ మమతా బెనర్జీని ఓడించాలని బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోంది.



# సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) - 2005 ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు రికార్డ్ వివరాలు తెలుసుకోవచ్చు .

**ఆర్ టీ ఐ ఎ ఎస్ అధ్యక్షులు డా,, కొర్ర, కిషన్ నాయక్ .**

**దేవరకొండ డివిజన్ ఏప్రిల్ 04, నేటి వెలుగు**

సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఇ) ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు పుస్తకం వివరాలను పొందవచ్చని, అది రహస్యమైన పత్రం కాదని స్పష్టం చేస్తోంది. 2013లో కేంద్ర సమాచార కమిషన్ ( సి ఐ సి) ఇచ్చిన ఒక కీలక తీర్పు ఆధారంగా ఈ కథనం రూపొందించబడింది.

దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి:

1. ప్రధానాంశం: సర్వీసు పుస్తకం రహస్యం కాదు

చాలా సందర్భాల్లో పౌర సమాచార అధికారులు ( పి ఎల్ ఓ ఎస్), ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకం అనేది వారి వ్యక్తిగత సమాచారమని (సెక్షన్ 8(1)(జె) కింద) చెప్పి ఇవ్వడానికి నిరాకరిస్తుంటారు. కానీ ఈ కథనం ప్రకారం:

ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించిన విద్యార్హతలు, నియామక వివరాలు, పదోన్నతులు ( ప్రమోషన్స్), బదిలీలు మరియు క్రమశిక్షణ చర్యల వంటి వివరాలు పబ్లిక్ డొమైన్ లో ఉండాలి. సెక్షన్ 10 ప్రకారం, ఒకవేళ సర్వీసు పుస్తకంలో ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వంటి వ్యక్తిగత వివరాలు ఉంటే, వాటిని మాత్రమే మరుగుపరిచి ( మస్కింగ్), మిగిలిన సమాచారాన్ని దరఖాస్తుదారునికి అందించవచ్చు.

2. కథనంలో పేర్కొన్న కీలక తీర్పు

కేసు వివరాలు: చేతన్ కొఠారి వర్సెస్ వెస్ట్రన్ రైల్వే (కేసు నెం: జ×జ/ూణ/ూ/2012/002874, తేదీ: 13.05.2013). ఈ కేసులో దరఖాస్తుదారు ఒక ఉద్యోగి సర్వీసు పుస్తకాన్ని కోరగా, అధికారులు నిరాకరించారు. కేంద్ర సమాచార కమిషన్ ఈ వాదనను తోసిపుచ్చుతూ, సర్వీసు పుస్తకంలోని వివరాలను బహిర్గతం చేయడం వల్ల సదరు ఉద్యోగికి ఎలాంటి నష్టం వాటిల్లదని, ఇది పారదర్శకతలో భాగమని తీర్పునిచ్చింది.

3. సర్వీసు పుస్తకం ద్వారా ఏమి తెలుసుకోవచ్చు?

ఒక ఉద్యోగిపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు లేదా అక్రమ నియామకాలు జరిగినప్పుడు సర్వీసు పుస్తకం కీలక సాక్ష్యంగా మారుతుంది:



డా,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

ఉద్యోగంలో చేరడానికి అనుసరించిన పద్ధతులు. సెలవులు మరియు ఇంక్రిమెంట్ల వివరాలు. ఉద్యోగిపై ఉన్న విచారణలు లేదా గతంలో తీసుకున్న క్రమశిక్షణ చర్యలు.

4. అధికారుల బాధ్యత

సెక్షన్ 4(1)(బీ) ప్రకారం: ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ ఉద్యోగుల వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించాలి.

సెక్షన్ 22: ఈ చట్టం ఇతర పాత చట్టాల కంటే శక్తివంతమైనది (ాజవతీతీఱసఱఅస్త్ర వటటవష్), కాబట్టి పాత నిబంధనలను సాకుగా చూపి సమాచారం ఆపడానికి వీలులేదు.

ముగింపు:

మీరు ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనలపై పోరాడుతున్నప్పుడు, సంబంధిత అధికారుల సర్వీసు రికార్డులను అడగడానికి ఈ సమాచారం మీకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఒక ముఖ్య గమనిక: RTI ఆర్ టీ ఐ దరఖాస్తు చేసేటప్పుడు, మీరు కేవలం "అవినీతిని నిరోధించడానికి లేదా పారదర్శకత కోసం" ఈ సమాచారం కోరుతున్నామని పేర్కొంటే మీ దరఖాస్తు మరింత బలంగా ఉంటుంది.ప్రజాసమస్యలు పరిష్కారం కోసం ఫోన్ నెం 9885122005 ను సంప్రదించగలరు.

# వివాహానికి ఆర్థిక సాయం అందించిన కిషన్ నాయక్

**దేవరకొండ డివిజన్ ఏప్రిల్ 04,నేటి వెలుగు**

దేవరకొండ మండలంలోని పర్వతండకు చెందిన నేనావత్ సోని అనే యువతి వివాహానికి కిషన్ నాయక్ పెద్దన్నలా మారి అండగా నిలిచారు. తల్లిదండ్రులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సోని పరిస్థితిని తెలుసుకున్న ఆయన, ఆమె వివాహానికి తన వంతు సహాయంగా లిక్0,000/- (యాభై వేల రూపాయలు) నగదుతో పాటు, నూతన వధువుకు పట్టుచీరను కానుకగా అందజేశారు.

**ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ:**

"తల్లిదండ్రులు లేని పిల్లలను ఆదుకోవడం మనందరి బాధ్యత. సోని వివాహం ఘనంగా జరగాలని, ఆమె నూతన జీవితం సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననీ తెలిపారు. ఆపదలో ఉన్న వారికి



సాయం చేయడం నా బాధ్యతగా భావిస్తాను," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామావత్ రవి, పల్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీనాథ్ పాదయాత్రకు సంఘీభావం తెలియజేసిన కావలి ఎమ్మెల్యే..

**నేటి వెలుగు ఏప్రిల్ 4: నెల్లూరు జిల్లా :కావలి**

నెల్లూరు జిల్లా, కవలిలో కూటమి అభ్యర్థుల విజయం కోసం జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరియు కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి భారీ మెజారిటీతో గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలని కోరుకుంటూ జనసేన పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్ ప్రత్యేక మొక్కు మొక్కుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని ముసునూరు ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కాలినడకన తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని శ్రీనాథ్ నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని పాదయాత్రను ప్రారంభించి శ్రీనాథ్‌కు సంఘీభావం ప్రకటించారు. శ్రీనాథ్ సంకల్పం విజయవంతం కావాలని, సురక్షితంగా తిరుమల చేరుకుని మొక్కులు



చెల్లించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనాథ్‌కు మద్దతు తెలిపారు.

# కట్టుబడి ఉంది కూటమి ప్రభుత్వం.

**నేటి వెలుగు భీమవరం : ఏప్రిల్ 04; జిల్లా కేంద్రమైన**

భీమవరం , మండలం, అనాకోడేరు గ్రామంలో భీమవరం నుంచి ఎల్.వి.ఎన్ పురం రోడ్డు వయా కోమరాడ - అనాకోడేరు కు రూపాయలు 2.89 కోట్లతో అదేవిధంగా వెంప గ్రామంలో మొగుల్తూరు నుంచి భీమవరం వయా వెంప రోడ్డు వరకు రూపాయలు 2.80 కోట్లతోశాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) శంకుస్థాపన చేశారు.పట్టణాల నుంచి గ్రామాల వరకు రోడ్ల అనుసంధానం పైదృష్టి సాధించామని ఆయన తెలిపారు. అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగాచర్యలు చేపట్టిందని, సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. మొత్తం రూపాయలు 5.69 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన జరిగిందని సూచించారు.



## ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు .

**బీ ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు :గుర్రం సురేష్.**

**డిండి( గుండ్లపల్లి) ఏప్రిల్ 04,నేటి వెలుగు .**




సీఐడీ కార్యాలయం ముట్టడి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ డిండి మండలం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఐడీ విచారణ పేరుతో వేదిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పాలని కోరారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు అరెస్ట్ అయిన వారిలో యూత్ పట్టణ అధ్యక్షులు ఎం డి రషీద్, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు గుర్రం సురేష్, మండల సోషల్ మీడియా సెక్రటరీ ఎండీ బాసీత్ తదితరులు ఉన్నారు.

## ప్రజలకిచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం.

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే:- రవీంద్ర కుమార్.**

**దేవరకొండ డివిజన్ ఏప్రిల్ 04,నేటి వెలుగు**




సిఐడి విచారణ పేరుతో వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సిఐడి కార్యాలయం ముట్టడి సందర్భంగా ఆయన ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక ల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలను ఇచ్చిందని ఇప్పుడు 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఎద్దేవా చేశారు అభివృద్ధి మరిచి అరెస్టుల పేరుతో ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ నాయకులు

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ బిల్యనాయక్**

**చింతపల్లి ఏప్రిల్ 04,నేటి వెలుగు**



చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన శివర్ల నర్సింహా పద్మ ల కుమారుడు శివ శిరీష వివాహ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ బిల్య నాయక్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,మర్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,తిరుమణి పాపయ్య,దాసరి తిరుపతయ్య,కాయితి బచ్చిరెడ్డి, మర్రు శ్రీనివాసరావు,మర్రు జనార్ధన్ రావు,మర్రు రంగారావు,రెడ్డి పరమేష్,బొడ్డు యాదగిరి, మొరుపోజు రాజు,దాసరి వెంకటయ్య,దాసరి ముత్తయ్య,రెడ్డి గాలయ్య, బోడ్డు సంతోష్,మునగాల అశోక్,సందె దేవయ్య,సందె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**దేవరకొండ మాజి శాసన సభ్యులు:-- రమావత్ రవీంద్ర కుమార్.**

**దేవరకొండ డివిజన్ ఏప్రిల్ 04,నేటి వెలుగు**




ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, కేసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని , ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అని ఆయన అన్నారు.పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని ఆయన అన్నారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? అని ఆయన ఘాటుగా విమర్శలు చేసారు.కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? అని ఆయన అన్నారు.ఒకవైపు "హేట్ స్పీచ్ బిల్" పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూడ మరోవైపు గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అని ఆయన ప్రశ్నించారు.ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూడ గూండా రాజ్యం అమలు చేస్తారా ఆయన అన్నారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూడ పాలనను గాలికి వదిలేసారా అని అన్నారు.ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటేడ ఇక్కడ పాలనను ఎవరు చూస్తారు,ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు అని ఆయన అన్నారు.మీ అణచివేతలకు, మీ నిర్బంధాలకు, మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటం అని ఆయన అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడులు జరిపిన గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర తెలంగాణ డీజీపీ కి డిమాండ్ చేశారు.ఇలాంటి దాడులు ఆపకపోతేడ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు.



## అభిమానులకు గుడ్ న్యూస్.. 'జైలర్ 2'పై రజనీకాంత్ బిగ్ అప్‌డేట్

సూపర్ స్టార్ రజనీకాంత్ తన చిత్రం 'జైలర్ 2'పై కీలక అప్‌డేట్ ఇచ్చారు. శనివారం ఎయిర్‌పోర్ట్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉందని వెల్లడించారు. చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ త్వరలోనే విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. 2023 ఆగస్టులో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూళ్లు సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'జైలర్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. తొలి భాగం విజయంలో కీలక పాత్ర పోషించిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ సీక్వెల్‌కు కూడా సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో రమ్యకృష్ణ, మిర్ణా మీనన్ తమ పాత్రలను కొనసాగిస్తున్నారు. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, తమిళ నటుడు విజయ్ సేతుపతి కూడా ఈ సీక్వెల్‌లో నటించినట్లు సమాచారం. దీంతో 'జైలర్ 2'పై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే ఎన్నికల గురించి ప్రజలకు ఏం చెబుతారని మీడియా అడగ్గా, రజనీకాంత్ కేవలం నవ్వుతూ ఆ ప్రశ్నకు సమాధానం దాటవేశారు. లోకనాయకుడు కమల్ హాసన్‌తో కలిసి నటించబోయే సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందని ప్రశ్నించగా, ఆ చిత్రం ఈ ఏడాది ఆగస్టులో మొదలవుతుందని స్పష్టం చేశారు.

## సినిమాలకు రివ్యూలు రాసేవారిపై జీవిత రాజశేఖర్ ఆగ్రహం

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, సీనియర్ హీరో రాజశేఖర్ కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ యాక్షన్ డ్రామా 'బైకర్' బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఏప్రిల్ 3న విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటి, నిర్మాత జీవిత రాజశేఖర్ రివ్యూయర్లపై చేసిన ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు ఫిలిం నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. 'బైకర్' సినిమా విజయోత్సవ సభలో జీవిత రాజశేఖర్ సినిమా రివ్యూల తీరుపై తన అసహనాన్ని వ్యక్తం చేశారు. సినిమా విశ్లేషణల విషయంలో రివ్యూయర్లు అనుసరిస్తున్న ధోరణిని జీవిత తప్పుబట్టారు. "సినిమాలో సెంటిమెంట్ ఎక్కువగా ఉంటే మెలోడ్రామా అని తీసిపారేస్తారు. అదే స్టైలిష్‌గా తీస్తే డెప్త్ లేదని అంటారు. అసలు ఏది నమ్మాలో మాకు అర్థం కావడం లేదు. సినిమా ఎలా తీయాలో ఇక రివ్యూయర్లనే అడుగుదామా అనిపిస్తోంది" అంటూ మండిపడ్డారు. ఒక సినిమా వెనుక వందలాది మంది కష్టం, కోట్లాది రూపాయల పెట్టుబడి ఉంటుందని జీవిత గుర్తుచేశారు. రివ్యూలు చూసి నిర్ణయించుకోకుండా, ప్రేక్షకులు స్వయంగా థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. "నేను 'బతుకు జట్కాబండి' వంటి షోలు చేసినప్పుడు ఎన్నో వాస్తవ ఎమోషన్స్ చూశాను. 'బైకర్' సినిమాలో శర్వానంద్, రాజశేఖర్ గారు తమ కళ్లతోనే ఆ భావోద్వేగాలను అద్భుతంగా పలికించారు" అని కొనియాడారు. షూటింగ్ ప్రారంభం నుంచి యూనిట్‌తో పాటే ప్రయాణించానని, దర్శకుడు అభిలాష్ రెడ్డి పడిన కష్టం తనకు తెలుసని, అందుకే థియేటర్‌లో కనురెప్ప వేయకుండా సినిమా చూశానని ప్రశంసించారు. చివరగా ఆమె ఒక కీలక సందేశాన్ని ఇచ్చారు. ఎవరితోనైనా మనస్పర్థలు ఉంటే మనసు విప్పి మాట్లాడుకోవాలని, ఎవరినీ దూరం పెట్టకుండా అందరితో సంతోషంగా ఉండటమే అసలైన జీవితమని పేర్కొన్నారు.





# టోక్యోలోని క్రంచీరోల్ యానిమే అవార్డు వేడుకలో ప్రజెంటర్‌గా రష్మిక మందన్న

ప్రముఖ సినీ నటి రష్మిక మందన్న టోక్యోలో జరగనున్న క్రంచీరోల్ యానిమే అవార్డు-2026 ప్రదానోత్సవంలో పాల్గొనున్నారు. జపనీస్ యానిమేషన్‌కు సంబంధించిన పేరుగాంచిన ఈ వార్షిక వేడుకకు ఆమె ప్రజెంటర్‌గా ఖరారయ్యారు. రష్మిక ప్రజెంటర్‌గా హాజరు కావడం ఇది రెండోసారి. మొదటిసారి 2024లో హాజరయ్యారు. భారత్ నుంచి ఈ అవార్డుల వేడుకకు వెళ్లిన మొదటి సినిమా సెలబ్రిటీగా నిలిచారు. క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 10వ ఎడిషన్ మే 23న టోక్యోలోని గ్రాండ్ ప్రిన్స్ హోటల్ షిన్ టకనావాలో జరగనుంది. ఈ వేడుక కోసం వివిధ దేశాలకు చెందిన తారలతో కూడిన ప్రజెంటర్ల జాబితాను రూపొందించారు. జపనీస్ నటి అసుకా సైటో, మెక్సికన్ గాయని మరియు నటి డానా, ప్రఖ్యాత కాస్‌ప్లేయర్ ఎనాకో, ఆస్ట్రేలియన్ గాయని మరియు గేయరచయిత్రి హన్నా బాంగ్, నటి కసుమి అరిమురా, నటి నానాసే నిషినో, హాలీవుడ్ నటుడు విన్‌స్టన్ డ్యూక్‌లతో కూడిన మొదటి విడత ప్రజెంటర్ల జాబితా బృందంలో రష్మిక మందన్న కూడా చేరారు. జపాన్ యానిమేటెడ్ చిత్రాలు, వెబ్ సిరీస్‌లు, వాటిలో సత్తా చాటిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు క్రంచీరోల్ యానిమే అవార్డులు ఇస్తారు. ప్రజెంటర్లుగా వీరంతా వేదికపై విజేతల వివరాలను ప్రకటించి, వారికి అవార్డులను అందజేస్తారు.

Edited, Published and owned by **PAMANAGUDNDLA NAVEEN KUMAR,** Printed at **SRI printers** at H.No. 1-47/1, Ganesh Nagar, Dandampelly, Nalgonda , Telangana State : Editor, **PAMANAGUDNDLA NAVEEN KUMAR** : **RNI No. TELTEL 2023/88559**, Cell : **9553276552,**